క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గోపూజ

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం సందర్భంగా నారాయణస్వామి ఆలయంలో అభిషేకం, అర్చన, గోపూజ, మహా నివేదన, పల్లకీసేవ పూజలు చేశారు. మహా నివేదన పూజల్లో భాగంగా భక్తులు పొంగళ్లు చేతబూని స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సీఎస్‌పురానికి చెందిన సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వెంగమ్మ దంపతులు వారి కుటుంబసభ్యులు నారాయణ, పీరమ్మల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు.

తీరంలో పర్యాటకుల సందడి


తీరం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న మెరైన్ పోలీసులు

సింగరాయకొండ: పాకల సముద్ర తీరం ఆదివారం పర్యాటకుల రాకతో సందడిగా మారింది. దీనికితోడు 500 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మాఘ పౌర్ణమి కావడంతో పర్యాటకులు సముద్ర స్నానాలు ఆచరించేందుకు తీరానికి పోటెత్తారు. మెరైన్, స్థానిక పోలీసులు సంయుక్తంగా బందోబస్తు నిర్వహించారు. రామాయపట్నం మెరైన్ ఎస్సై షేక్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వాన్ని పెంపొందించే ధ్యాన మనోప్రస్థానం

టంగుటూరు: స్థానిక సీవీఆర్ కళ్యాణ మండపంలో మాఘ పౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి గురు విశ్వస్ఫూర్తి వారు అనుగ్రహించిన దివ్య సందేశాన్ని చదివి వినిపించారు. మలినేని విద్యా సంస్థల డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ.. మనిషిలో చెడుని తొలగించి మంచిని పెంచుకోవడానికి ధ్యానం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి ట్రస్టు సభ్యులు, వివిధ గురు పీఠాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు కూచిపూడిలో గడపగడపకు మన ప్రభుత్వం

మద్దిపాడు: మండలంలోని కూచిపూడి గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

చేతి వృత్తిదారులకు ప్రయోజనం


మాట్లాడుతున్న కొండపి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జేఏసీ కన్వీనర్ సురేష్

టంగుటూరు: కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌తో చేతి వృత్తిదారులకు ప్రయోజనం కలుగుతుందని కొండపి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జేఏసీ కన్వీనర్ సురేష్ పేర్కొన్నారు. ఆదివారం టంగుటూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 140 రకాల పేర్లతో పిలువబడుతున్న విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ చేతి వృత్తిదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజనతో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఉందన్నారు. నియోజకవర్గ కన్వీనర్ గొర్రెపాటి వెంకటాచారి, సింగరాయకొండ కన్వీనర్ ఆదిమూలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి విరాళం

కందుకూరు అర్బన్: పట్టణంలోని అంకమ్మతల్లి దేవాలయం పునఃనిర్మాణానికి సన్నపరెడ్డి నారపరెడ్డి రూ.30,832 విరాళం అందజేశారు. అమ్మవార పాదాల చెంత బంగారు యంత్రానికి ముచ్చు వేణు ధర్మపత్ని సుజాత రూ.5,544 ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, మాల్యాద్రి, అవుల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు గృహ సారథులకు శిక్షణ

వెలిగండ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గృహ సారథులకు శిక్షణ నిర్వహించనున్నట్లు సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొంటారన్నారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు విధిగా పాల్గొనాలన్నారు.

మనమంతా జగనన్న సైనికులం

- టీడీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టండి
- కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు సోదరభావంతో పనిచేయాలి
- ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


పాల్గొన్న గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లు

కనిగిరి రూరల్: 'మనమంతా జగనన్న సైనికులం.. మనందరిది.. ఒకే బాట, ఒకే మాటా జగనన్న మాట అని' ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం కనిగిరి మున్సిపాలిటీ, మండల రూరల్ గ్రామాల గృహ సారథులు, కన్వీనర్లతో సమావేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అందచేస్తున్నారన్నారు. టీడీపీ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు సోదరభావంతో పనిచేసి టీడీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

టీడీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టండి..

వైఎస్సార్ సీపీ హయాంలో అనేక సంక్షేమ పథకాలను అందచేస్తున్నారు.. మీ హయాంలో మీరు ఒక్క పథకానైన్నా సక్రమంగా అమలు చేశారా..అని నిలదీయాలని ఎమ్మెల్యే బుర్రా పిలుపునిచ్చారు. బాదుడే బాదుడు అంటూ టీడీపీ నేతలు వస్తే ప్రజలు తిరగబడి వాళ్లను బాదారని, మరలా ఇదేం ఖర్మ అంటూ వస్తే.. జనం రాష్ట్రానికి మీరే ఖర్మ అంటూ తిరగబడ్డారని, ఇప్పుడు యువగళం అంటూ పాతళగళంలోకి వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ పాలనలో అవినీతి రాజ్యమేలిందని గుర్తుచేశారు. టీడీపీ, వాటి అనుబంధ మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గృహ సారథులు, వలంటీర్లకు రానున్న రోజుల్లో చాలా మంచి జరుగుతుందని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు మనమంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. జగనన్న మళ్లీ సీఎం అయితే మీ అందరికీ మంచి రోజులు వస్తాయని వెల్లడించారు. ఈ నెల 11 నుంచి ప్రతి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలను సేకరించాలన్నారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకూడదనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

వైఎస్సార్ సీపీ 175 సీట్లు గెలవడం ఖాయం

టీడీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 175 సీట్లు విజయం సాధించడం ఖాయమని, కనిగిరిలో అత్యధికంగా 50 వేల మెజారీతో విజయం సాధిస్తామని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన పాలన అందిస్తున్నామని, అందుకు నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల విజయాలేనన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ అట్లా రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్, ఏపీమెడికల్ కౌన్సిల్ మెంబర్ పెరుగు మురళీ కృష్ణా, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, రాష్ట్ర నాయకులు సాల్మన్ రాజు, ఎస్కే జిలాని, బసిరెడ్డి పిచ్చిరెడ్డి లు మాట్లాడారు. వైస్ చైర్మన్ మాణిక్యరావు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సచివాలయ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దేవరాజ్, దేవకి రాజీవ్, పాతిరెడ్డి రాజా, సయ్యద్ రిజ్వాన, పసుపులేటి దీప, రామనబోయిన ప్రశాంతి, దేవకి సత్యావతి, నక్కా ఉమాదేవి, చొప్పరపు మాధవి, తిరుతపయ్య, షఫీ ఆజాద్, పులి శ్రీను, పెన్నా ఏడుకొండలు, దాసరి మురళీ, శ్రీహరిరెడ్డి, సిద్దారెడ్డి, మీరావలి, ఖాజా, చింతం శ్రీను, లింకన్, చిన కాశయ్య, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, రామన శ్రీను, దుర్గమ్మ, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, నాగూర్‌బీ, భారతి, కంటు గురవయ్య పాల్గొన్నారు. అనంతరం 'మా నమ్మకం నువ్వే జగన్' గృహ సారథులకు ప్రభుత్వ పథకాల ప్రచార సాధన కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

గృహ సారథులే రథ సారథులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

లింగసముద్రం: గృహ సారథులే రథ సారథులని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక వేముల అంజయ్య కల్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మూడున్నరేళ్లలో అందించిన పథకాలు, చేసిన మంచి పనులను వలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథుల సమన్వయంతో ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధి, వైఎస్సార్ సీపీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలన్నారు. కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నియమించారన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత గృహ సారథులు, కన్వీనర్లపైనే ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిపై రాక్షసులంతా ఏకమై వెంటాడటం చూస్తున్నామన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్ సీపీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. నియోజకవర్గంలో ఆరు తారురోడ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. వెలిగొండ నుంచి రాళ్లపాడుకు వచ్చే కాలువకు టెండర్లు పూర్తయ్యాని, వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న కందుకూరు బైపాస్ రోడ్డు కూడా త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. పనులు జరిగి పెండింగ్‌లో ఉన్న బిల్లులు మార్చి లోగా చెల్లిస్తామని తెలిపారు. కందుకూరులో రెండు అర్బన్ పీహెచ్‌సీ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు ప్రచార సామగ్రి గిట్లు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మూరి కనకారావు, ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య, మండల వైసీపీ కన్వీనర్ పిచ్చపాటి తిరపతిరెడ్డి, జేసీఎస్ అబ్జర్వర్ వరికూటి క్రిష్టారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పులి రాఘవులు, వంటేల శ్రీనివాసులు, దామా సీతారామయ్య, డబ్బుగొట్టు మల్లికార్జున, కొలికి లక్ష్మీ నరసింహం, నాయకులు డాక్టర్ చెన్నుప్రసాద్, కేశంరెడ్డి క్రిష్టారెడ్డి, బత్తిన మధు, చీమల శ్రీను, నోటి వెంకటేశ్వర్లు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, గంగినేని మధు, పంగా చెన్నపనాయుడు, గొర్రెపాటి చిన చెంచురాయ్య పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం కావాలి

- వరికూటి అశోక్‌బాబు


పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

టంగుటూరు: వైఎస్సార్ సీపీ బలోపేతానికి గృహ సారథులు కృషి చేయాలని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. కాఫీ విత్ గృహసారథి కార్యక్రమంలో భాగంగా ఆదివారం టంగుటూరు పురం సెంటర్‌లోని తక్కెళ్లపాటి విజయలక్ష్మి ఇంట్లో పార్టీ శ్రేణులతో అశోక్‌బాబు సమావేశమయ్యారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, బీసీడి ఉదయకుమార్, ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, బొడ్డు రవీంద్ర, దాసరి సుబ్బారావు, కసుకుర్తి శ్రీనివాసరావు, శిఖా దినకర్, కొమ్ము కోటేశ్వరరావు, దుగ్గిరాల పేరరాజు, దేవరపల్లు మురళి, షేక్ శ్రీనివాసరావు, బిళ్లా అనీల్, యరమాల నిరంజన్, శిఖా సుదర్శన్, శిఖా విజయ, మిడసల ప్రసాద్, నత్తల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

7న గృహ సారథులకు అవగాహన సదస్సు

సీఎస్‌పురం: గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లకు ఈ నెల 7వ తేదీ మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను వివరించి, పార్టీని బలోపేతం చేసేందుకు గృహ సారథులను నియమించినట్లు చెప్పారు. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్ఎంఎస్ కల్యాణ మండపం జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొంటారని చెప్పారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్న పాలనలోనే పేదలకు ఆర్థిక భరోసా


మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రచార కిట్‌ను జేసీఎస్ మండల ఇన్‌చార్జికి అందజేస్తున్న వరికూటి

- వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: పేదలకు ఆర్థిక భరోసా దక్కాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లుకు నిర్వహించిన అవగాహన సదస్సులో వరికూటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. గతంలో బూత్ కమిటీ సభ్యులను నియమించేవారని ప్రస్తుతం వారి స్థానంలో గృహ సారథులను నియమించారన్నారు. గృహ సారథులకు ప్రత్యేక గుర్తింపు, పార్టీలో సముచిత స్థానం ఉంటాయన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. సచివాలయ కన్వీనర్లు ప్రభుత్వానికి, గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీకి వారధిలాంటివారని అన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి టీడీపీ ప్రభుత్వంలో పథకాల పేరుతో ఏవిధంగా దోపిడీ జరిగిందో తెలియజేయడంతోపాటు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వారు పొందిన లబ్ధిని వివరించి, రెండు ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాన్ని వారికి కళ్లకు కట్టేలా చెప్పాలన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పథకాల పేరుతో ప్రజలకు ఒక్క పైసా ఇవ్వకుండా కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. టీడీపీ జమానాలో ఒక్క పేదవానికి కూడా సెంటు స్థలం ఇవ్వలేదన్నారు. జగనన్న పాలనలో సుమారు 2 లక్షల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల రూపంలో పేదలకు ఇచ్చారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టా ఇవ్వడంతో పాటు ఇల్లు కట్టుకోవటానికి 1.80 లక్షల రూపాయలు, కరెంటు మీటరు, ఉచితంగా ఇసుక ఇస్తున్నారని గుర్తు చేశారు. జగన్ ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రతి గృహసారథి, సచివాలయ కన్వీనర్, గ్రామ వలంటీర్ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచార కిట్‌ను జేసీఎస్ మండల ఇన్‌చార్జి తన్నీరు సుబ్బారావుకు వరికూటి అందజేశారు. గృహసారథులు ఇంటింటికి ప్రచారానికి వెళ్లేటప్పుడు ఈ కిట్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 70 వేల గడపలు పూర్తి చేసిన సందర్భంగా వరికూటిని నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఎంపీపీ కట్టా శోభారాణి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, యన్నాబత్తిన చిన్నా, షేక్ పటేల్, రాజు వెంకటేశ్వరరెడ్డి, గాదంశెట్టి గుప్తా, కాళహస్తి వెంకారెడ్డి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో 23 కుటుంబాలు చేరిక


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హుసేన్‌రెడ్డి

పామూరు: పామూరుతో పాటు మండలంలోని నర్రమారెళ్ల గ్రామ పంచాయతీకి చెందిన 23 కుటుంబాల వారు ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, మాజీ సర్పంచ్ గుంటుపల్లె సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కండువావేసి వారిని పార్టీలో చేర్చుకున్నారు. ఈసందర్భంగా హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అధికశాతం ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు షేక్.ఖాదర్ బాషా, ఆకుపాటి రమణయ్య, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గడ్డం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే సొంతింటి కల సాకారం


కరిముల్లాకు బీసీడి ఉదయకుమార్ చేతుల మీదుగా నగదు అందిస్తున్న అశోక్‌బాబు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సొంతింటి కల సాకారమైందని లబ్ధిదారుడు షేక్ కరిముల్లా సంతోషం వ్యక్తం చేశారు. టంగుటూరు ఆలకూరపాడు రోడ్డులో జగనన్న కాలనీలో గృహ ప్రవేశానికి వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు ఆదివారం హాజరయ్యారు. కరిముల్లా కుటుంబానికి ప్రోత్సాహకంగా రూ.10 వేల నగదును పార్టీ నాయకుడు బీసీడి ఉదయకుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వాకా బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం


సీఎస్‌పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నేతలు

సీఎస్‌పురం: ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సీఐటీయూ జిల్లా మాజీ నాయకుడు సయ్యద్ హనీఫ్ అన్నారు. సీఐటీయూ 5వ మండల మహాసభ మండల కార్యదర్శి ఎస్ తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో నిర్వహించారు. సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక శివాలయం వద్ద నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హనీఫ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చేలా ఉందని సామాన్య ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైన్, నిమ్జ్, దొనకొండ కారిడార్ తదితరాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం స్థానిక వడ్డెపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో సీఐటీయూ ప్రతినిధుల సభ ఏసురత్న అధ్యక్షతన జరిగింది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, ఆశావర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు రాఘవమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు ఊసా రాజ్యలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడారు.

నేడు నవజాత స్థిరీకరణ యూనిట్ ప్రారంభం

ఉలవపాడు: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నవజాత స్థిరీకరణ యూనిట్ ప్రారంభించనున్నట్లు వైద్యాధికారి సతీష్‌బాబు తెలిపారు. ఉదయం 10 గంటలకు కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. పిల్లలకు సంబంధించిన వ్యాధులు తెలుసుకునేందుకు ఈ మిషన్‌ను ఉపయోగిస్తారు. అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

217 మందికి వైద్య పరీక్షలు


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

పామూరు: ఒంగోలు కిమ్స్‌వైద్యశాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. శిబిరంలో క్టర్ రమేష్‌బాబు, శ్రీధర్‌బాబు, జగదీశ్వర్‌రెడ్డి, రామాంజనేయులు, సృజని గుండె, ఎముకలు, కీళ్లు, నరాలు, గ్యాస్ట్రబుల్, ఉదరకోశ, కిడ్నీల్లో రాళ్లు, మూత్రకోశ, స్త్రీ సంబంధిత వ్యాధులు, సాధారణ వ్యాధులకు 217 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వీరిలో ఆరుగురిని మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలుకు సిఫార్సు చేసినట్లు కోఆర్డినేటర్ బాలకోటయ్య తెలిపారు.

47 మందికి వైద్య పరీక్షలు


రోగులను పరీక్షిస్తున్న మాదాసి వెంకయ్య

టంగుటూరు: స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య బజారులో నిర్వహించిన ఉచిత ప్రజా వైద్య కేంద్రంలో ఆదివారం పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 47 మందిని పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరమైన ఉచితంగా ప్రైవేట్ ఆసుపత్రిలో చేయిస్తామని చెప్పారు. అనంతరం స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహాదారు, ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ నాయకులు బొట్ల రామారావు, సంస్థ ప్రతినిధులు బొడ్డు శ్రీనివాసరావు, దుగ్గిరాల సునీల్, నత్తల హరిబాబు, బుర్రి చంద్ర, మద్దెల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సముదాయానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీపతి దేవస్థానం ఆవరణలో వ్యాపార సముదాయానికి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. ఆలయంలో గృహ నిర్మాణంతో పాటు వ్యాపారాలకు అనువుగా గదులు ఏర్పాటు చేయడానికి దేవదాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ చేవూరు వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్వీనర్లుగా వెంకటేశ్వర్లు, రామచంద్రారెడ్డి

కనిగిరి రూరల్: కనిగిరి పట్టణ సచివాలయ కన్వీనర్‌గా వేల్పుల వెంకటేశ్వర్లు, రూరల్ 25 పంచాయతీల సచివాలయ కన్వీనర్‌గా అట్లా రామచంద్రారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం ప్రకటించారు. అనంతరం అట్లా రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఘనంగా సన్మానించారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి విధేయుడిగా పనిచేసి, రానున్న ఎన్నికల్లో పార్టీకి మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చేందుకు పనిచేస్తానన్నారు. ఎంతో నమ్మకంతో మండల సచివాలయ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మహా సుదర్శన యాగం

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం మాఘ పౌర్ణమి పర్వదినం సందర్భంగా మహా సుదర్శన యాగం నిర్వహించారు. యాగంలో 108 మంది దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు అన్నదానం చేశారు.